సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

మంగళవారం । 5 । నవంబర్ । 2024



సోమశిలలో 70.425 టీఎంసీలు

సోమశిల: జలాశయంలో సోమవారానికి 70.425 టీఎంసీలు ఉన్నాయి. ఎగువ నుంచి 12,805 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, డెల్టాకు 2,100, ఉత్తరకాలువకు 700, కండలేరుకు 10 వేలు, దక్షిణ కాలువకు 5 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రా)	రూ.80,950
22 క్యారెట్లు ఆర్నమెంట్ (1గ్రా)	రూ.7,370
3 శాతం జీఎస్టీతో	రూ.7,591
నవర (8 గ్రా)	రూ.60,728

వాతావరణం

గరిష్ఠం/కనిష్ఠం 33.2 /26.5

జిల్లాలో మంగళవారం ఆకాశం మేఘావృతంగా ఉండి అక్కడక్కడ చిరు జల్లులు కురిసే అవకాశం ఉంది. సోమవారం గాలిలో తేమ 68 శాతం ఉంది.

న్యూస్‌రీల్

టెట్ ఫలితాల విడుదల

- 45.7 శాతం మంది అర్హత

నెల్లూరు (టౌన్): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. జిల్లాలో నాలుగు సెంటర్లలో ప్రతి రోజు రెండు విడతలుగా గత నెల 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 9,160 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 7,573 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 45.7 శాతం మంది అర్హత సాధించినట్లు తెలిసింది. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు డీఎస్సీ పరీక్షకు హాజరుకానున్నారు.

షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక



షూటింగ్ బాల్‌కు ఎంపికైన క్రీడాకారుల జట్టు

కోవూరు: జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సీనియర్స్ పురుషుల విభాగంలో క్రీడాకారుల ఎంపిక మండలంలోని పాటూరు జెడ్పీహెచ్‌ఎస్ క్రీడా మైదానంలో జరిగింది. ఎంపికైన జిల్లా జట్టు ఈ నెల 9, 10వ తేదీల్లో కర్నూలు జరిగే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటుందని నెల్లూరు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణయ్య తెలిపారు.

నేడు కావలిలో జాబ్‌మేళా

నెల్లూరు రూరల్: కావలి పట్టణంలో నిరుద్యోగులకు మంగళవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి వినయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావలిలోని వీఎస్‌యూ అనుబంధ పీజీ సెంటర్‌లో ఉదయం 10.30 గంటలకు ఈ జాబ్‌మేళా ప్రారంభమవుతుందన్నారు. ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగావకాశాల కల్పిస్తాయని తెలిపారు. 10వ తరగతి, డిగ్రీ పాసై 18 నుంచి 36 ఏళ్ల లోపు యువతి,యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ వెంట ఆధార్, విద్యార్హతల సర్టిఫికెట్, బయోడేటా, ఇతర ధ్రువీకరణ పత్రాలు తీసుకురావాలన్నారు.

ప్రశ్నిస్తే.. సంకెళ్లు

- ఉదయగిరి వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియాపై టార్గెట్
- రెడ్‌బుక్ రాజ్యాంగం ఒత్తిళ్లకు తలొగ్గుతున్న పోలీసులు
- శివారెడ్డి అక్రమ అరెస్ట్‌పై విమర్శలు




రాజారెడ్డితో శివారెడ్డి (కుడి వైపు)

ఉదయగిరి: నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా వింగ్‌లో చురుగ్గా పనిచేసిన వ్యక్తులపై కూటమి నేతలు కక్ష కట్టారు. పోలీసులపై ఒత్తిళ్లు తెచ్చి అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు. రెండు.. మూడేళ్ల క్రితం సోషల్ మీడియాలో పెట్టిన చిన్న చిన్న పోస్టులను వెతికి వెలికి తీసి అరెస్ట్ చేయిస్తున్నారు. వింజమూరు మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేస్తున్న పెసల శివారెడ్డిని ఆదివారం పోలీసులు అరెస్ట్ చేసిన తీరుపై ప్రజాస్వామ్యవాదులు, వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల్లో అమలు జాప్యంపై ప్రభుత్వ తీరు ఎండగడుతూ పోస్టులు పెట్టడం నేరంగా ఎలా పరిగణిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. శివారెడ్డి తన ఫొటో స్టూడియోలో ఉండగా ముందస్తు 41ఏ నోటీసులు కానీ, సమాచారం కానీ ఇవ్వకుండా సివిల్ డ్రెస్‌లో పోలీసులు వచ్చి కిడ్నాప్ తరహాలో కారులో తీసుకెళ్లడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వరికుంటపాడు ఎస్సై రఘునాథ్‌తో పాటు మరో ముగ్గురు కానిస్టేబుళ్లు కనీసం అతని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా తీసుకెళ్లిన దృశ్యాలు అక్కడ ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఆయన కుటుంబ సభ్యులు స్థానిక పోలీసుస్టేషన్‌కు వెళ్లి విచారించగా సమాధానం లేదు. పోలీసులు శివారెడ్డిని ఉదయగిరి తీసుకెళ్లి అక్కడ ఉదయగిరి సీఐ ఎస్.వెంకట్రావు కారులో ఎక్కించి కళ్లకు గంతలు కట్టి సీతారామపురం తీసుకెళ్లారు. అక్కడ ఎస్సై ఉండే ఓ రూమ్‌లో ఉంచి సుమారు రెండు గంటల పాటు విచారించారు. ఈ విషయం మీడియాలో ప్రచారం కావడంతో రాత్రి 10 గంటల సమయంలో ఉదయగిరికి తీసుకొచ్చారు. అక్కడ అర్ధరాత్రి వరకు విచారించారు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌పై అర్ధరాత్రి 2 గంటల సమయంలో పంపారు. సోమవారం ఉదయం ఎస్పీ కార్యాలయానికి తీసుకెళ్లారు. సెల్‌ఫోన్‌లో ఉన్న డేటాను పరిశీలించారు. సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని సాయంత్రం ఇంటికి పంపారు. నియోజకవర్గంలో మరికొందరిపై త్వరలో కేసులు నమోదు చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

అవమానించి.. అనునయించి..

ఎంపీ వేమిరెడ్డిని అధికారుల్లో డమ్మీని చేసే ప్రయత్నం

- రాజకీయ ప్రయోజనాలకే అంట కాగుతున్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- గతంలో రాజ్యసభ ఇస్తానని ఆఖరులో అవమానించిన టీడీపీ అధినేత
- మొన్నటి ఎన్నికల్లో డబ్బు సంచుల కోసమే వేమిరెడ్డి వెంట
- అవసరం తీరిపోగానే.. కరివేపాకులా చేసే ప్రయత్నం
- హడావుడిగా చంద్రబాబును కలిసిన వేమిరెడ్డి
- చర్చకు దారితీసిన మంత్రుల మధ్య ఆధిపత్య పోరు



జిల్లా టీడీపీలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ముగ్గురు మంత్రుల సమక్షంలో డీఆర్‌సీ సాక్షిగా జరిగిన అవమానం తర్వాత పర్యావసాన పరిణామాలు రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారాయి. నలుగురిలో అవమానించి.. నాలుగు గోడల మధ్య వేమిరెడ్డిని అనునయించేందుకు మంత్రులు ఆయన ఇంటికి వెళ్లడం, వేమిరెడ్డి ఆగమేఘాల మీద సీఎం చంద్రబాబును కలవడంపై రకరకాలుగా చర్చలు జరుగుతున్నాయి. జిల్లాలో ఇద్దరు మంత్రుల మధ్య అంతర్గతంగా జరుగుతున్న ఆధిపత్య పోరు కూడా చర్చకు దారితీసినట్లు తెలుస్తోంది. ఈ పర్యావసాన పరిణామాలు రాజకీయ తుఫాన్‌గా మారుతుందా? లేదా టీ కప్పులో తుఫాన్‌గా సమసిపోతుందా? అనే అంశాలపై ముఖ్యంగా టీడీపీలో తీవ్ర చర్చ నడుస్తోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి టీడీపీలో అవమానాలు కొత్తేమీ కాదు. గత టీడీపీ హయాంలో పార్టీ కండువా కప్పి రాజ్యసభ ఇస్తామని ఊరించి చివరకు ఊసూరుమనిపించారు. వైఎస్సార్‌సీపీలోకి వచ్చి రాజ్యసభ దక్కించుకుని అధికారం అనుభవించి మొన్నటి సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీలోకి వెళ్లి ఎంపీగా విజయం సాధించినా.. ఆ పార్టీలో మాత్రం ఇమడలేకపోతున్నారు. ఎన్నికల వేళ డబ్బు సంచుల కోసం వేమిరెడ్డి చుట్టూ చేరి భజన చేసిన ఎమ్మెల్యేలు ప్రస్తుతం ఆయన్ను డమ్మీని చేసేందుకు ఓ పథకం ప్రకారం అవమానాలు చేస్తున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. జిల్లా పరిపాలన యంత్రాంగంపై వేమిరెడ్డికి పట్టులేదనిపించేందుకే ఆదివారం జరిగిన డీఆర్సీ సమావేశంలో అవమానపడేలా చేశారన్న ప్రచారం వేమిరెడ్డి అనుచర వర్గంలోనే వినిపిస్తోంది.

అక్కడిలా.. ఇక్కడిలా..

దాదాపు ఆరు నెలల తర్వాత తొలిసారిగా జిల్లా సమీక్ష మండలి సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్‌తో పాటు జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎమ్మెల్యేలు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ హాజరయ్యారు. ఈ కీలక సమావేశానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆహ్వానించిన జిల్లా అధికారులు ఆయన్ను పట్టించుకోలేదు. ప్రొటోకాల్ ప్రకారం కనీస గౌరవం కూడా ఇవ్వకపోవడంతో అసహనానికి గురైన ఆయన సమావేశాన్ని బాయ్‌కాట్ చేసి బయటకు వచ్చేశారు. వెళ్లిపోతున్న ఎంపీని పిలిచేందుకు మంత్రి ఆనం ఒక్కరే వెళ్లారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రితో పాటు మరో మంత్రి నారాయణ కనీసం వేదిక దిగి రాకపోవడంతో ఒక ఎంపీకి ఇవ్వాల్సిన గౌరవం ఇదేనా.. నన్ను అవమానిస్తారా? అంటూ వేమిరెడ్డి ఆగ్రహంతో వెళ్లిపోవడం రాష్ట్ర స్థాయిలోనే చర్చనీయాంశమైంది. పది మందిలో వేమిరెడ్డిని అవమానించడంలో సక్సెస్ అయిన జిల్లా మంత్రులు, అధికారులు తీరిగ్గా ఆయన ఇంట్లో నాలుగు గోడల మధ్య అనునయించే ప్రయత్నాలు చేశారు. దీనిపై వేమిరెడ్డి ఏమాత్రం సంతృప్తి చెందలేక.. 24 గంటలు గడవక ముందే సీఎం చంద్రబాబును కలవడంపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. జిల్లాలో జరుగుతున్న సహజ వనరుల దోపిడీ వ్యవహారాల నుంచి జిల్లా పరిపాలనా యంత్రాంగం వైఫల్యం, జిల్లా పెత్తనంపై జరుగుతున్న ఆధిపత్య పోరు విషయాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాడని ఆయన అభిమానులు చెబుతున్నారు. మరి వేమిరెడ్డికి జరిగిన అవమాన ఘటన వ్యవహారం ఎంత మేరకు జిల్లా రాజకీయాలపై ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

మంత్రుల మధ్య ఆధిపత్య పోరు

జిల్లాపై పెత్తనం కోసం మంత్రుల మధ్య ఆధిపత్య పోరు జరుగుతోంది. ఎవరి ప్రోద్బలంతో వేమిరెడ్డికి ఇలాంటి అవమానం ఎదురైందనే చర్చ జరుగుతోంది. ఈ ఘటనతో పాటు, ఇటీవల జరిగిన కొన్ని వ్యవహారాలు పరిశీలిస్తే.. జిల్లాలో అధికార యంత్రాంగంపై పెత్తనం ఎవరిదో అర్థమవుతుందని టీడీపీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఇసుక టెండర్ల వ్యవహారంలో కూడా మంత్రి నారాయణ మాట చెల్లుబాటు కాలేదు. లాటరీ విధానం అమలు చేయమని మంత్రి నారాయణ స్వయంగా కలెక్టర్‌కు చెప్పి చేయించినా వెంటనే టెండర్లను రద్దు చేయడం వెనుక పెద్ద వ్యవహారం నడిచిందని టీడీపీ వర్గాల్లో ప్రచారం సాగింది. ఈ వ్యవహారంతో జిల్లా అధికార యంత్రాంగంపై పెత్తనం కోసం ఇద్దరు మంత్రుల మధ్య ప్రస్తుతం వార్ నడుస్తోందని ప్రచారం సాగుతోంది. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ స్వయంగా అనధికార ఫ్లెక్సీలు కట్టే విధానాన్ని నిరోధిస్తున్నట్లు ప్రకటన చేసినా ఎవరూ పట్టించుకోలేదు. యథాతథంగానే ఫ్లెక్సీలు కట్టించి నారాయణ మాటకు విలువ లేకుండా చేశారు. ఇసుక రీచ్‌ల్లో యంత్రాలు పెడితే సీజ్ చేస్తామని చెప్పిన నాలుగు రోజుల వ్యవధిలోనే ఆయన సొంత నియోజకవర్గంలో కూడా ఇసుక రీచ్‌ల్లో యంత్రాలు పెట్టి యథేచ్ఛగా ఇసుక దోపిడీ చేస్తున్నారు. ఈ ఘటనలు చూస్తే మంత్రి నారాయణ చెల్లని నాణెం అయ్యారనే ప్రచారం కూడా లేకపోలేదు. ఈ పరిణామాలు ఎటు దారితీస్తాయో వేచి చూడాల్సిందే.

పథకం ప్రకారమే అవమానమా?

ఎంపీ వేమిరెడ్డిని జిల్లా మంత్రులు అధికారులు ద్వారా ఓ పథకం ప్రకారమే అవమానించేలా చేశారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. స్వతహాగా వివాదాలకు దూరంగా ఉండే వేమిరెడ్డికి అన్ని వర్గాల్లో ఆదరణ ఉంది. ఆర్థికంగా ఉన్నతుడైన వేమిరెడ్డి జిల్లా పరిపాలన యంత్రాంగంలో పట్టు సాధిస్తే తాము డమ్మీలయ్యే అవకాశం ఉందని భావిస్తున్న మంత్రులు, ఆయనొక డమ్మీ అని చూపించే ప్రయత్నంలో భాగంగానే ఈ అవమానం జరిగిందని ఆయన వర్గీయులే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల వేళ డబ్బు సంచుల మూటల కోసం భజన చేసిన వారే ఇప్పుడు కరివేపాకులా వాడిపడేస్తున్నారని వేమిరెడ్డి అభిమానులు మండిపడుతున్నారు. ఎన్నికలు పూర్తయి ఆరు నెలలు గడవక ముందే ఎంపీ వేమిరెడ్డి టీడీపీలో ఇమడలేని పరిస్థితి కనిపిస్తోందంటున్నారు.













దేదీప్యం.. కార్తీక దీపం

'ఆరనీకుమా ఈ దీపం కార్తీక దీపం.. చేరనీ నీ పాదపీఠం కర్పూర దీపం' అంటూ భక్తులు వెలిగించిన కార్తీక దీపాలతో ఆది దంపతులు కొలువైన క్షేత్రాలు దేదీప్యమానంగా శోభిల్లాయి. పవిత్ర కార్తీకమాసం తొలి సోమవారం వేకువజాము నుంచే భక్తులు పోటెత్తడంతో 'ఓం నమః శివాయ' ప్రణవ స్మరణతో శైవక్షేత్రాలు ఆ బోశాశంకరుడు కొలువైన కైలాసాన్ని తలపించాయి. జిల్లాలో వివిధ రూపాల్లో ముక్కంటి కొలువైన ఆలయాల్లో శాస్త్రోక్తంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, క్షీరాభిషేకాలు, విశేష పూజలు భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఉపవాస దీక్షలతో, కార్తీకదీపాలు వెలిగించి, సర్వాలంకార శోభితంగా కొలువైన శివపార్వతులను దర్శించుకున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

ఎన్నికల డ్యూటీకి వచ్చి తల్లీకొడుకు..

ఈ ఏడాది మే నెల 12వ తేదీ సైదాపురం మండలం చాగణంకు చెందిన ఐసీడీఎస్ ఉద్యోగిని బట్టా సుభాషిణి(55)కి అధికారులు కావలిలో అసెంబ్లీ ఎన్నికల విధులు కేటాయించారు. దీంతో ఆమె తన కుమారుడు విజయ్ (28)ను తోడు తీసుకుని రైల్లో గూడూరు నుంచి కావలి రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. స్టేషన్ నుంచి బయటకు వచ్చేందుకు పట్టాలు దాటుతుండగా, దురంతో ఎక్స్‌ప్రెస్ రైలు రావడాన్ని గమనించిన కుమారుడు తల్లిని కాపాడేందుకు ముందుకు రావడంతో ఇద్దరిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు.

ఊరికి వెళ్తూ తల్లీకుమార్తె..

తండ్రి చనిపోవడంతో తల్లిని నిద్ర చేయడానికి తీసుకువచ్చిన కుమార్తె తిరిగి వదిలిపెట్టేందుకు వెళ్తూ గత నెల 31వ తేదీన తల్లీకూతుర్లు ఛిద్రమైపోయారు. బాపట్ల జిల్లా పిట్టలవానిపాళెం మండలం అల్లూరుకు చెందిన వజ్రమ్మ (60) భర్త ఇటీవల చనిపోయాడు. దీంతో నిద్ర చేయడానికి కావలిలో ఉన్న తన కుమార్తె శిరీష (30) ఇంటికి వచ్చింది. తొమ్మిది రోజులు నిద్ర చేసిన తర్వాత స్వగ్రామానికి వెళ్లడానికి కుమార్తెను తోడుకు తీసుకుని కావలి రైల్వేస్టేషన్‌కు చేరుకుంది. బిట్రగుంట నుంచి విజయవాడకు వెళ్లే ప్యాసింజర్ రైల్లో వీరు బాపట్లకు సిద్ధమయ్యారు. ఆ రైలు సాధారణంగా వచ్చే మూడో నంబర్ ప్లాట్‌ఫాంకు తల్లి కూతుర్లు చేరుకున్నారు. అయితే రైలు వచ్చే ముందు ప్యాసింజర్ రైలు ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంకు వస్తుందని అనౌన్స్‌మెంట్ ప్రకటించారు. దీంతో వజ్రమ్మ ఉన్న ప్లాట్ ఫాం నుంచి రైలు ట్రాక్ లోకి దిగి రైలు వచ్చే ప్లాట్ ఫాంకు చేరుకునే ప్రయత్నం చేసింది. కాగా వజ్రమ్మ ఫుట్‌ఓవర్ బ్రిడ్జి ఎక్కలేక పట్టాలు దాటి వెళ్లేందుకు ప్రయణించారు. ఆ ప్లాట్‌ఫాం ఎక్కలేక ఇబ్బంది పడుతుండగా గమనించిన కూతురు తల్లిని ప్లాట్‌ఫాం ఎక్కించే ప్రయత్నం చేస్తుండగా కోయంబత్తూరుకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు తల్లీకూతుర్లను ఢీకొట్టింది. ఇద్దరు కూడా నుజ్జునుజ్జు అయిపోయి ప్రాణాలు కోల్పోయారు.



శిరీష (ఫైల్)



వజ్రమ్మ (ఫైల్)

మరణ మృదంగం

పట్టాలు దాటుతూ కోల్పోతున్న ప్రాణాలు

- కదులుతున్న రైలును ఎక్కే ప్రయత్నంలో మరికొందరు
- ఆఖరి నిమిషంలో రైలు ప్లాట్‌ఫాం మార్పులతో ట్రాక్ దాటుతూ..
- ఫుట్‌పాత్‌పై ప్రయాణిస్తూ కొందరు

రైల్వేశాఖ నిర్లక్ష్యం ప్రయాణికుల పాలిట ప్రాణసంకటంగా మారింది. రైల్వేస్టేషన్ పట్టాలపై మరణమృదంగం కొనసాగుతోంది. జిల్లాలో అత్యధిక రాబడి అందించే రైల్వేస్టేషన్లలో కావలి ఒకటి. ఇక్కడ ప్రయాణికులకు మెరుగైన వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించడంతో ఈ పరిస్థితి దాపురించింది. రైలు పట్టాలు దాటకుండా ఫుట్‌ఓవర్‌బ్రిడ్జి ఉన్నప్పటికీ మెట్లు ఎక్కి దిగలేక కొందరు.. మరికొందరు అంతదూరం తిరిగి వెళ్లలేమనుకుంటూ పట్టాలు దాటుతూ ప్రాణాల మీదకు తెచ్చుకున్నారు. ఫుట్ ఓవర్ ఎక్కలేని వృద్ధులు తక్కువ ఎత్తులో ఉన్న ప్లాట్‌ఫాంను కుటుంబ సభ్యుల సహాయంతో పట్టాలు దాటుతున్నారు. స్టేషన్‌లో ఎస్కలేటర్, లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ప్రధానంగా స్టేషన్‌లో ఆగే రైళ్లకు అనౌన్స్‌మెంట్ ఒక ప్లాట్‌ఫాం చెబుతుండగా, చివరి క్షణంలో మరో ప్లాట్‌ఫాం మీదకు రావడంతో ఇటీవల తల్లీకూతుళ్ల మరణానికి కారణమైంది.

కావలి: కావలి రైల్వేస్టేషన్ ప్రయాణికులకు మృత్యుమార్గంగా మారింది. కావలి ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్ (జీఆర్‌పీ) పరిధిలోని తెట్టు– పడుగుపాడు మధ్య చోటు చేసుకుంటున్న మరణాలకంటే.. కావలి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం మధ్య జరిగే మరణమృదంగం మిన్నంటుతోంది. ఒక్క కావలి రైల్వేస్టేషన్ పరిసరాల్లోనే ఏడాదికి మరణాల సంఖ్య 50కి తగ్గడం లేదు. కావలి జీఆర్‌పీ పరిధిలో ఏడాదికి మరో 100 మరణాలపై పైగానే ఉంటున్నాయి. అయితే తెట్టు– పడుగుపాడు రైల్వేస్టేషన్ల మధ్య జరుగుతున్న మరణాలన్నీ కూడా జీఆర్పీ పోలీసుల రికార్డుల్లో నమోదు కావడం లేదని సమాచారం. చాలా వరకు గుర్తుతెలియని వ్యక్తుల మరణాలుగా నమోదవుతున్నాయి. రైల్వే సిబ్బంది కానీ, స్థానికులు కానీ గమనించి రైల్వే పోలీసుల దృష్టికి తెస్తే కానీ, రికార్డుల్లోకి ఎక్కడం లేదు. రైళ్లలో తలుపుల వద్ద (ఫుట్‌బోర్డు) నిల్చొని, కూర్చొని ప్రయాణిస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారు. డోర్ వద్ద కూర్చోవడం, రైలు నడుస్తుండగా సెల్ ఫోన్లు చూడడం, సెల్ఫీలు దిగడం వంటివి చేస్తున్నారు. రైలు అప్పుడప్పుడు కుదుపులకు గురవడంతో ఒక్కసారిగా ఫుట్‌బోర్డుపై ఉన్న వారు కింద పడి మృతి చెందుతున్నారు. ప్రమాదాల నివారణకు రైల్వేశాఖ మరింత ప్రచారం చేపట్టి చర్యలు తీసుకోవాలి. ఇక కావలి రైల్వేస్టేషన్‌లో భద్రతాపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రైల్వేస్టేషన్‌కు ఉత్తరం, దక్షిణం వైపు రైలు పట్టాలు దాటే సౌలభ్యం లేకుండా చేయాల్సి ఉంది. ఈ రెండు వైపుల రైలు పట్టాలు దాటుతూ ఉత్తరం, తూర్పు వైపు పట్టణంలోకి రాకపోకలు సాగిస్తుంటారు. రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫాం మధ్య ఉన్న రైలు పట్టాలపై నడుచుకుంటూ అటూ ఇటూ తిరగకుండా ఉండేలా ఇనుప కంచెను ట్రాక్‌ను శాశ్వతంగా ఉండేలా ఏర్పాటు చేయాలి. ఫుట్‌ఓవర్ బ్రిడ్జికి అనుబంధంగా నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ త్వరితగతిన అందుబాటులోకి వచ్చేలా చేయగలగాలి.



కావలి రైల్వేస్టేషన్‌లో ప్లాట్ ఫాంపైకి చేరుకోవడానికి రైలు పట్టాలు దాటుతున్న మహిళలు



ఇటీవల ఐదుగురు దుర్మరణం

కావలి రైల్వేస్టేషన్ పరిధిలోనే ఇటీవల ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. గత నెల 31న తల్లీకూతురు మృతి చెందారు. గత నెల 21వ తేదీ కావలి రైల్వేస్టేషన్‌లో రైలు కింద పడి 45 ఏళ్ల గుర్తు తెలియని మహిళ, గత నెల 22వ తేది కావలిలో మెడికల్ షాపు నిర్వాహకుడు పానుగంటి మాల్యాద్రి (50) కావలి రైల్వేస్టేషన్ వద్ద రైలు పట్టాలు దాటుతుండగా గుర్తు తెలియని రైళ్ల ఢీకొని మరణించారు. ఈ ఏడాది సెప్టెంబర్ 16వ తేదీ కావలి రైల్వేస్టేషన్ వద్ద కొండాపురం మండలం ఎర్రబల్లికి చెందిన మందా మాలకొండయ్య (70) గుర్తు తెలియని రైలు ఢీకొని మరణించాడు.



రైలు పట్టాలు దాటుతున్న వృద్ధులు

కొత్తగా వచ్చాను.. పరిస్థితులు చక్కబెడుతా

ఇప్పటి వరకు లా అండ్ ఆర్డర్‌లో పని చేశాను. రైల్వే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తించడం ఇదే మొదటిసారి. అందువల్ల రైల్వేలో సమస్యలు ఎలా ఉంటాయో అవగాహన చేసుకొని పరిస్థితులను చక్కబెట్టేందుకు కృషి చేస్తాను.

– ఐ.రమాదేవి, ఎస్‌ఐ, కావలి రైల్వే పోలీస్‌స్టేషన్

రాబడి ఉన్నా.. భద్రత పై నిర్లక్ష్యం

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జిల్లా కేంద్రం నెల్లూరు తర్వాత పెద్ద పట్టణం కావలిలో 2.5 లక్షలకు పైగా జనాభా ఉంది. దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్ పరిధిలో ఉన్న అత్యంత కీలకమైన రైల్వేస్టేషన్లలో కావలి ఒకటి. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల పరిధిలోని కనీసం 500 గ్రామాల ప్రజలు సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేయడానికి కావలిలోని రైల్వేస్టేషన్‌కు చేరుకుని తమ గమ్యస్థానాలకు వెళ్తుంటారు. ఉత్తర భారదేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి విజయవాడ మీదుగా చెన్నై, బెంగళూరు, తిరుపతి మీదుగా దక్షిణ భారదేశంలోని తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు రాకపోకలు సాగించే ప్రయాణీలకుల రైళ్లు రోజుకు 500 కావలి రైల్వేస్టేషన్ మీదుగానే వెళ్తుంటాయి. మరో 700 గూడ్సు రైళ్లు కూడా కావలి మీదుగానే రాక పోకలు సాగిస్తుంటాయి. అయితే కావలిలో ఆగే పరిమిత రైళ్లలో ప్రయాణం చేయడానికి ఏడాదికి 11 లక్షలు మంది ప్రయాణికులు కావలి రైల్వేస్టేషన్ ద్వారా తమ గమ్యస్థానాలకు చేరుకుంటుంటారు. ప్రయాణికులు ద్వారా ఏడాదికి రూ.12 కోట్లు కావలి రైల్వేస్టేషన్ ద్వారా రైల్వేశాఖకు రాబడి సమకూరుతోంది. సరుకు రవాణా ద్వారా ఏడాదికి మరో రూ.2 కోట్లు ఆదాయం వస్తోంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడంతో, ముఖ్యంగా భద్రతా పరమైన చర్యలు తీసుకోవడంతో రైల్వేశాఖ బాధ్యతారాహిత్యంతో కూడిన నిర్లక్ష్యం వల్ల ప్రయాణికులు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.

క్లుప్తంగా

కార్యదర్శి లైంగికంగా వేధిస్తున్నాడు

- కలెక్టర్, ఎస్పీకి గిరిజన మహిళ ఫిర్యాదు

రాపూరు: మండలంలోని సిద్దవరం, రాపూరు పంచాయతీల కార్యదర్శి చెంచయ్య తనను లైంగికంగా వేధిస్తున్నాడంటూ కోటూరుపాడు గ్రామానికి చెందిన గిరిజన మహిళ నాగలక్ష్మి సోమవారం నెల్లూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే రాపూరు పోలీసుల దృష్టికి కూడా తీసుకెళ్లింది. ఈ సందర్భంగా ఆమె వివరాలు వెల్లడించారు. నాగలక్ష్మి తండ్రి యల్లంపల్లి శంకరయ్య 1993 ఆగస్టు 20వ తేదీన అనారోగ్యంతో మృతిచెందాడు. అయితే మరణ ధ్రువీకరణ వివరాలు రికార్డులో ఎక్కించలేదు. ఇప్పుడు తెలుగుగంగకు సంబంధించి నష్ట పరిహారం రూ.10 లక్షలు వస్తాయని అధికారులు చెప్పడంతో పంచాయతీలో శంకరయ్య డెత్ సర్టిఫికెట్ కోసం పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరిగింది. కార్యదర్శి చెంచయ్య తన కోరిక తీర్చాలని ఆమెను వేధించాడు. వీడియోకాల్లో కనిపించాలని ఒత్తిడి చేశాడు. గూడూరుకు రావాలని అదురుకుండటంతో విసుగు చెందిన నాగలక్ష్మి కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేసింది. అధికారులు స్పందించి విచారించాలని ఆదేశించడంతో రెండుయ్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంపై సీఐ విజయకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మారిన విద్యుత్ శాఖ హద్దులు

కావలి: విద్యుత్ శాఖ పరిపాలనలో భాగంగా హద్దులను మారుస్తూ ఆ శాఖ ఏపీఎస్పీడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ) తిరుపతి అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కావలి డివిజన్‌లోకి కందుకూరు టౌన్, రూరల్ సబ్ డివిజన్లను కలిపారు. ఇప్పటి వరకు కందుకూరు సబ్ డివిజన్ ఒంగోలు పరిధిలో ఉండేది. కావలి డివిజన్‌లోని కోవూరు సబ్ డివిజన్‌ను వేరుచేసి ప్రత్యేక డివిజన్‌గా హోదా పెంచారు. ఇందులో బుచ్చిరెడ్డిపాళెం, ఇందుకూరుపేట, కోవూరు, ఎన్నెల్ పాళెం సబ్ డివిజన్లను ఏర్పాటు చేశారు. బుచ్చిరెడ్డిపాళెం సబ్ డివిజన్‌లోని దగదర్తి మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేసిన అల్లూరు సబ్ డివిజన్‌లో కలిపారు. కావలి డివిజన్‌లో ఉన్న కలిగిరి సబ్ డివిజన్‌ను ఆత్మకూరు డివిజన్‌లో కలిపారు. ఇప్పటి వరకు నెల్లూరు టౌన్, నెల్లూరు రూరల్, కావలి, ఆత్మకూరు డివిజన్లుండగా ఇప్పుడు కొత్తగా కోవూరును ఏర్పాటు చేశారు. అలాగే ఇప్పటి వరకు జిల్లాలో 13 సబ్ డివిజన్లు ఉండగా, మరో ఆరు కొత్తగా ఏర్పాటు చేశారు.

వినతులిచ్చాం.. ఆదుకోండయ్యా..

- కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'
- అధికారులకు 339 అర్జీల అందజేత



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆనంద్, అధికారులు

నెల్లూరు(దర్గామిట్ట): 'అయ్యా చాలా దూరం నుంచి వచ్చాం. మా వినతులు పరిశీలించి ఆదుకోండి' అని ప్రజలు అధికారులను కోరారు. కలెక్టర్ ఆనంద్ నేతృత్వంలో సోమవారం కలెక్టరేట్ ఆవరణలోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. దీనికి జనం వెల్లువలా తరలివచ్చారు. మొత్తం 339 అర్జీలు వచ్చాయి. వాటిలో ప్రధానంగా రెవెన్యూ శాఖకు 127 అర్జీలు, పీఆర్‌కు 30, పోలీస్ శాఖకు 27, సెర్ప్‌కు 19, పౌరసరఫరాల శాఖకు 13 అర్జీలు వచ్చాయి. ఆనంద్, జేసీ కార్తీక్, డీఆర్వో ఉదయభాస్కర్, జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

వినతుల్లో కొన్ని..

- సైదాపురం మండలం ఊటుకూరులో జనవాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలంటూ గ్రామస్తులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. 16 సంవత్సరాలుగా గ్రామ శివారులో ఉన్న షాపును ఈసారి జనావాసాల మధ్య ఏర్పాటు చేశారన్నారు.
- మనుబోలు మండలం జట్లకొండూరు గ్రామంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఆక్రమించుకుని ప్లాట్లు చేస్తున్నారన్నారు.
- అనంతసాగరం మండలానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకుడైన హాసనిమ కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ సీమాంధ్ర అధ్యక్షుడు పందిటి సుబ్బయ్య కోరారు. బాధితురాలితో వినతిపత్రం ఇప్పించారు.
- కోవూరు నియోజకవర్గంలోని చంద్రశేఖరపురం వద్ద నిర్మించిన ఏకలవ్య గురుకుల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు సుధీర్, సంజయ్‌కుమార్ కోరారు. పీఈటీ, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ కొరత ఉందని, 450 మంది విద్యార్థులకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని వినతిపత్రంలో పేర్కొన్నారు. వారి వెంట కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీరాములు, మైనారిటీ నాయకులు ఇర్ఫాన్, సాగర్, కిశోర్ తదితరులున్నారు.

రుణమాఫీ చేయించండి సారూ..



మేం అందులం. మా కుమారుడు కూడా అంధుడే. అతని అనారోగ్య పరిస్థితుల కారణంగా బ్యాంక్‌లో రూ.9 లక్షల మేర రుణం తీసుకున్నాం. దీనిని మాఫీ చేయించి ఆదుకోవాలి.

– దానియేలు దంపతులు, నెల్లూరు

పోర్టు నిర్వాసితుల పరిధిలోకి చేర్చాలి



నిరసన తెలుపుతున్న సాలిపేట గ్రామస్తులు

రామాయపట్నం పోర్టు భూసేకరణ నిర్వాసితుల పరిధిలోకి తమను చేర్చి నష్టపరిహారం అందించాలని సాలిపేట బీసీ కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ, పోర్టు నిర్వాసితుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో తొలుత కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ పోర్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బీసీ కాలనీలో సర్వే చేసిన ఇప్పటి వరకు పరిహారం ఇవ్వకుండా వదిలేశారని చెప్పారు. సాలిపేట గ్రామస్తులు మాట్లాడుతూ భూములతోపాటు, ఇళ్లను కూడా తీసుకుని సరైన పరిహారం చెల్లించాలని విన్నవించారు. విచారణ జరిపి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సీఐటీయూ నాయకులు అల్లాడి గోపాల్, కొలగట్ల సురేష్, జి.వెంకటేశ్వర్లు, గ్రామస్తులు ఆట్ల కోటయ్య, కొమరిక కోటయ్య, కొక్కిలిగడ్డ సుబ్రహ్మణ్యం, నన్నెబోయిన శ్రీరామరావు, నన్నెబోయిన మాలకొండయ్య, దల్లా వేణు స్వామి, సుధాకర్, రామ్మోహన్, రవి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని వేడుకోలు



బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ కృష్ణకాంత్

నెల్లూరు(క్రైమ్): నెల్లూరు నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి 103 మంది విచ్చేసి తమ సమస్యలను ఫిర్యాదుల రూపంలో ఎస్పీ కృష్ణకాంత్‌కు అందజేశారు. చట్టపరిధిలో విచారించి న్యాయం చేస్తామని ఆయన బాధితులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, డీటీసీ డీఎస్పీ గిరిధర్, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, ఎస్‌బీ – 2 ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరెడ్డి, ఫిర్యాదుల సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల్లో కొన్ని..

- సీతారామపురానికి చెందిన బాలయ్య అతని కొడుకు ఆన్‌లైన్ మార్కెటింగ్ సంస్థలో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో సంపాదించవచ్చని రూ.3 లక్షలు నగదు జమ చేయించారని, డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసగించారని మర్రిపాడు మండలానికి చెందిన రత్నయ్య, కరిముల్లాలు ఫిర్యాదు చేశారు.
- కారు డ్రైవర్‌గా పరిచయమైన ఎ.చిన్నికన్నా నా ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరిస్తున్నాడని ఆత్మకూరుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని గూడూరు ప్రాంతానికి చెందిన కవిత రూ.3 లక్షలు తీసుకుని నకిలీ ట్రైనింగ్ పత్రాలు అందించిందని వేదాయపాళేనికి చెందిన ఓ యువతి అర్జీ ఇచ్చారు.
- నా భర్త చెడువ్యసనాలకు బానిసయ్యాడు. దీంతో కలహాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో నా భర్త ఆరేళ్ల కుమార్తెను తీసుకుని ఎటో వెళ్లిపోయాడని, ఆచూకీ తెలియజేయాలని ఒంగోలుకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు.
- మా కుమార్తెను ఎందుకు వేధిస్తున్నారని అడిగిన నా భర్తపై ఆకతాయిలు దాడి చేశారని వారిపై చర్యలు తీసుకోవాలని ఇందుకూరుపేట మండలానికి చెందిన ఓ మహిళ వినతిపత్రం ఇచ్చారు.
- అదనపుకట్నం కోసం భర్త, అత్తింటివారు ఇంటి నుంచి గెంటేశారని, కౌన్సెలింగ్ చేసి కాపురాన్ని చక్కదిద్దాలని ఆత్మకూరు ప్రాంతానికి చెందిన ఓ మహిళ ఎస్పీని కోరారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

నెల్లూరు(క్రైమ్): ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న ఘటన నెల్లూరు వెంగళరావునగర్‌లో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. వెంగళరావునగర్ బీ బ్లాక్‌కు చెందిన అమీర్ (35), షబానా దంపతులకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. అమీర్ కార్పెంటర్ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే పనులు నామమాత్రంగా ఉండటంతో సంపాదన కుటుంబ అవసరాలకు సరిపోయేదికాదు. దీంతో ఆ పని మానేసి బాడుగకు ఆటోను తీసుకుని నడుపుతుండేవాడు. అయితే సంపాదన అంతంతమాత్రంగానే ఉండగా రెండు నెలల క్రితం ఫైనాన్స్‌లో కొత్త ఆటోను తీసుకుని తిప్పసాగాడు. ఆర్థిక ఇబ్బందులు తాళలేకపోతున్నానని చద్పాత తానని భార్యతో అనగా ఆమె సర్దిచెబుతూ వచ్చింది. ఆదివారం సాయంత్రం రామకోటయ్యనగర్‌లోని బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉండటంతో అమీర్ భార్య, పిల్లలను ఆటోలో అక్కడ దింపి లిపెట్టాడు. రాత్రి 9.30కు వస్తానని భార్యకు చెప్పి వెళ్లిపోయాడు. ఇంటికెళ్లి ఇనుప పైపునకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి 10 గంటలైనా అమీర్ రాలేపోవడంతో భార్య, పిల్లలు ఇంటికెళ్లి చూశారు. అమీర్ ఉరేసుకుని ఉండగా పెద్దగా కేకలు వేశారు. స్థానికుల సహాయంతో కిందకు దించి జీజీహెచ్‌కు తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. షబానా సోమవారం వేదాయపాళెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు.

మాది అధికార పార్టీ.. ఏమైనా చేస్తాం

- నరసింహకొండకు సమీపంలో గ్రావెల్ అక్రమ తవ్వకాలు
- టీడీపీకి చెందిన ఓ సర్పంచ్ కనుసన్నల్లో..
- పదిరోజులుగా టిప్పర్లలో తరలింపు



గ్రావెల్ తవ్వకాల కోసం ఏర్పాటు చేసిన జేసీబీ

నెల్లూరు సిటీ: అధికారం మాది.. అక్రమాలు చేస్తాం. అధికారులు మమ్మల్ని ఏం చేయలేరనే రీతిలో ఉన్నారు తెలుగు తమ్ముళ్లు. ప్రధానంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చాలామంది నేతలు ప్రకృతి వనరులను కొల్లగొడుతూనే ఉన్నారు. ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తమవుతున్నా ఏ మాత్రం చలనం లేదు. రూరల్ మండలంలోని నరసింహకొండకు సమీపంలో ఉన్న కొండ్లపూడి గ్రామ పరిధిలో కొండ పోరంబోకు భూముల్లో పదిరోజులుగా అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు సాగిస్తున్నారు. ఆయా భూముల్లో ఐదడుగుల మేర జేసీబీలతో తవ్వకాలు జరిపారు. రోజూ 70 టిప్పర్లలో ఇతర ప్రాంతాలకు గ్రావెల్‌ను అక్రమ రవాణా చేస్తున్నారు. రాత్రి 8 నుంచి తెల్లవారుజామున 5 గంటల వరకు ఈ తంతు యథేచ్ఛగా జరుగుతోంది. ప్రజాప్రతినిధుల ఒత్తిళ్లతో అధికారులు, పోలీసులు ఏమీ చేయలేకపోతున్నారు.

అంతా అతనే..

గ్రావెల్ తవ్వకాలు టీడీపీకి చెందిన ఓ సర్పంచ్ కనుసన్నల్లో జరుగుతున్నాయి. ఆయనే తన అనుచరులతో జేసీబీలను ఏర్పాటు చేయించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. టిప్పర్లు గ్రావెల్ లోడుతో రాత్రి వేళల్లో వేగంగా రాకపోకలు సాగిస్తుండడంతో వాహనదారులు భయపడుతున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళనకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారం కోసం వీఆర్‌ఏల ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఆర్‌ఏలు

నెల్లూరు(దర్గామిట్ట): సమస్యలు పరిష్కరించాలని వీఆర్‌ఏలు డిమాండ్ చేశారు. ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కె.పెంచలనరసయ్య, జిల్లా అధ్యక్షుడు బాస్కర్ మాట్లాడుతూ వీఆర్‌ఏలు గ్రామాల్లో కీలకంగా పనిచేస్తున్నారన్నారు. వారికి పేస్కేల్ నుంచి వేతనాలు పెంచలేదన్నారు. అర్హులైన వారికి పదోన్నతులు ఇవ్వలేదన్నారు. తెలంగాణలో వీఆర్‌ఏలను పర్మినెంట్ చేస్తూ పే స్కేల్ అమలు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరిస్తుందని ఎదురుచూస్తున్నామన్నారు. యువగళం పాదయాత్రలో లోకేశ్ కూడా హామీ ఇచ్చారన్నారు. అనంతరం కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓబులేసు, హనుమంతు, పెంచలయ్య, బాషా, వెంకటేష్, కనకాద్రి తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: 127
లేయర్ (లైవ్)	: 110
బ్రాయిలర్ చికెన్	: 230
బ్రాయిలర్ స్కిన్‌లెస్	: 256
లేయర్ చికెన్	: 187



కరేడులో అవినీతిపై జోరుగా చర్చ

- టీడీపీ నాయకుల మధ్య విభేదాలు


ఉలవపాడు: కూటమి ప్రభుత్వంలో కరేడు గ్రామంలో జరుగుతున్న అవినీతిపై జోరుగా చర్చ సాగుతోంది. టీడీపీలో ఉన్న ఇద్దరు నేతల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. సోషల్ మీడియా ద్వారా ఒకరిపై ఒకరు పెట్టిన ఆరోపణలు గ్రామానికి చెడ్డపేరు తెస్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన బీసీ నాయకుడు పోటుబోయిన శ్రీనివాసులు అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం ద్వారా నెలకు రూ.60 వేలు, చెరువుల్లో, కుంటల్లో ఇసుక, మట్టి అమ్ముకోవడం, ఆటవీ భూమిలో ఇసుక దోపిడీ, ఇంకా పేదవాళ్ల కడుపు కొడుతున్నాడని సొంత పార్టీ నాయకులే ఆరోపిస్తున్నారు. కరేడు చెరువులో ఉన్న చిల్లకర్ర వన్నా రూ.5 వేలు చొప్పున అక్రమంగా అమ్ముడు, వీఓఏ ఉద్యోగం ఇప్పిస్తానని రూ.లక్ష తీసుకున్నాడని, ఈయన అవినీతికి అడ్డులేకుండా పోయిందని బహిరంగంగానే మరో నేత చెంచురామిరెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే. మరోవైపు చెంచురామిరెడ్డి ఉద్యోగాల పేర్లతో మోసం చేశాడని, పంచాయతీ కార్మికులతో ఇంట్లో పని చేయిస్తాడని శ్రీనివాసులు వర్గం ఆరోపిస్తోంది. ఇద్దరు నాయకుల మధ్య విభేదాలు పార్టీకి తలనొప్పిగా మారాయి. తెలుగు తమ్ముళ్ల అవినీతిపై ప్రజల్లో చర్చ జరుగుతోంది.

సహకార సంఘాల ద్వారా ఎరువుల సరఫరా

నెల్లూరు(వీఆర్సీసెంటర్): సహకార సంఘాల ద్వారా రైతులకు ఎరువులను సక్రమంగా సరఫరా చేయాలని డీసీఓ గుర్రప్ప ఆదేశించారు. సోమవారం ఆయన నెల్లూరులో వివరాలు వెల్లడించారు. పలు జిల్లాలకు చెందిన 30 పీఏసీఎస్ సంఘాల సీఈఓలు, సిబ్బందికి 15 రోజుల పాటు సమగ్ర పోషణ నిర్వహణపై సర్టిఫికెట్ కోర్సులో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది పూర్తయిన తర్వాత పీఏసీఎస్ సీఈఓలు, సిబ్బంది ఎరువుల వ్యాపారాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

మద్యం తాగి బైక్‌పై వేగంగా వెళ్తూ..

- రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రహుల్ మృతదేహం

మర్రిపాడు: మండలంలోని కండ్రిక – భీమవరం రహదారిపై సోమవారం రాత్రి మోటార్‌బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. ఎగువ భీమవరానికి చెందిన బెల్దారి రహుల్, అతని తండ్రి తమ టీవీఎస్ ఎక్సెల్‌పై ఆత్మకూరుకు పని నిమిత్తం వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. దారిలో వాహనం దిగిపోవడంతో తీసుకుని వస్తున్నారు. ఈ క్రమంలో ఆటో రావడంతో రహుల్ తండ్రిని ఎక్కించి పంపించాడు. మద్దిపాళెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం తాగి మోటార్‌బైక్‌పై మితిమీరిన వేగంతో వస్తూ మూలమలుపు వద్ద ఆగిన రహుల్‌ను ఢీకొట్టాడు. దీంతో అతను రోడ్డు పక్కన పడిపోయాడు. ఢీకొట్టిన వాహనదారుడు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి రహుల్ పని పోయాడని భావించి బైక్ వదిలేసి పరారయ్యాడు. 108 సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించగా రహుల్ మృతిచెందాడు. వారి సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న మర్రిపాడు పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదానికి కారణమైన బైక్ దేవురు గ్రామానికి చెందిన ఓబుల్‌రెడ్డి అనే వ్యక్తి పేరుపై ఉంది. 108కు సమాచారం చేసిన వ్యక్తి పేరు బ్రహ్మశాల యాదవ్ రవీంద్రారెడ్డి అని వచ్చిందని సిబ్బంది తెలిపారు.

యువకుడి బలవన్మరణం

వరికుంటపాడు: మండలంలోని వేంపాడు పంచాయతీ భోగ్యంవారిపల్లికి చెందిన పూజల వెంకటేశ్వర్లు (25) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై రఘునాథ్ కథనం మేరకు.. మద్యానికి బానిసైన వెంకటేశ్వర్లు డబ్బు కోసం తరచూ తల్లిని వేధించేవాడు. అయితే మాత్రం వేసుకుంటానని నగదు ఇవ్వాలని ఆదివారం తల్లిని అడిగాడు. ఆమె నిరాకరించడంతో మనస్తాపానికి గురైన అతను రాత్రి గదిలోకి వెళ్లి గదియ పెట్టుకుని ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. సోమవారం ఉదయం కుటుంబసభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేశారు. ఉదయగిరిలో మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు.

నిమ్మ ధరలు (కిలో)

పెద్దవి	: రూ.50
సన్నవి	: రూ.35
పండ్లు	: రూ.20

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905330 | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించవలసిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను మా బ్యాంకు ఆవరణలో 13-11-2024వ తేదీన బహిరంగ వేలము వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి ప్రతికాముఖంగా ఇదియే తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు
నెల్లూరు బ్రాంచ్ (628), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 9490711202			
1	180038673726	మూని శ్రీనివాసరావు, తండ్రి: ఎం. హరినాథ్, 17/400, నెల్లూరు-524004	15.00 గ్రా
2	180294044526	తంతర ఉమాదేవి, 16 1 644, మచ్చాపాటి వారి వీధి, నెల్లూరు-524001	35.40 గ్రా
రాపూరు బ్రాంచ్ (13468), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 9440905296			
3	180284009875	జోతము సునీత, భర్త: మస్తాన్, రాపూరు, నెల్లూరు, ఏపి – 524408	17.90 గ్రా
అనికేపల్లి బ్రాంచ్ (గొలగమూడి) (13506), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 9440374225			
4	180324011809	[illegible]	24.30 గ్రా
నెల్లూరు భక్తవత్సలనగర్ బ్రాంచ్ (13508), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 9490711202			
5	180024159584	మూని శ్రీనివాసరావు, తండ్రి: ఎం. హరినాథ్, డి.నెం. 17/400, నెల్లూరు-524004	21.70 గ్రా
కలిగిరి బ్రాంచ్ (13536), ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా. ఫోన్: 8985998406			
6	180194466962	మద్దూల మహేష్ రెడ్డి, తండ్రి: ఏరుకుల రెడ్డి, మద్దూల వారి పాలెం, కలిగిరి-524224	26.7 గ్రా
7	180222786433	మద్దూల మహేష్ రెడ్డి, తండ్రి: ఏరుకుల రెడ్డి, మద్దూల వారి పాలెం, కలిగిరి-524224	9.9 గ్రా

వేలం నియమనిబంధనలు: (1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- ధరావత్తు సొమ్మును సంబంధిత బ్రాంచ్‌లో చెల్లించి వేలంలో పాల్గొనవలెను. (2) పై నగలను వేలం తేదీనాటికి ఉన్నటువంటి బంగారం ధరను బట్టి రిజర్వు ధర నిర్ణయించబడును. [illegible] (9) ఇతర వివరములకు సంబంధిత బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించవలెను.

తేది:05-11-2024, ప్రదేశం: నెల్లూరు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

O.A. 674/2024

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:
Canara Bank (formerly Syndicate Bank), Dargamitta Branch, rep. by its power of attorney holder, Sri Vinoth C. ...Applicant Bank
And:
M/s Khizra Educational Society
Rep. by its President, Sd Khamuruddin & others. ....Defendants

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To
D1) M/s Khizra Educational Society, Rep. by its President, Mr Sd Khamuruddin Door No. 1-35, Venkatachalam Mandal, Nellore Dist-524320.
D2) Sd Khamuruddin, S/o Sd Khijuruddin, #12-312, Kamsali Street, Mullumudi Bustand, Santhapeta, Nellore-524001.
D4) Smt. Md Noorulaine, W/o Sd Khamuruddin, #12-312, Kamsali Street, Mullumudi Bustand, Santhapeta, Nellore-524001.
D6) Shaik Abdul Azeez S/o Abdulla, Door No. 21-4-112, Komati Street, China Bazar, Nellore-524001.

Whereas, O.A. 674/2024 was listed before the Honourable Presiding Officer/ Registrar on 12.11.2024.

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against the defendants for recovery of amount of Rs. 1,49,45,235.04 Ps (application along with copies of documents etc., annexed).

In accordance with sub section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(1) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted.
(2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(3) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending and disposal of the application for attachment of properties.
(4) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(5) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the application and to appear before Presiding Officer/Registrar on 12-11-2024 at 10:30 A.M. failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 24-10-2024.
Assistant Registrar
Debts Recovery Tribunal, Visakhapatnam

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ఆఫర్!!! ఆఫర్!!! ఆఫర్!!! ఆఫర్!!! కేవలం 5లక్షలకే హైవే దగ్గర ప్లాటు.మొదటి 10మందికి 50గ్రాముల గోల్డ్ ఫ్రీ. వివరాలకు సంప్రదించండి: 88860 60049. [NA-6664]

■DTCP మరియు NUDA Approved Plots అమ్మకమునకు కలవు. ముత్తుకూరు రోడ్డు, కాకుపల్లి దగ్గర. MR Properties. Contact : 79935 16359, 91542 64224 [NA-23839]

TO-LET

■Flat No. 302 (3BHK-Duplex) MC Homes Apartment, Saraswathi Nagar (Near Magunta Layout under bridge, Nellore). Cell : 94409 76555, 94421 02516. [NA-6671]

■కమర్షియల్ స్పేస్:విజయకేర్ హాస్పిటల్, విజయమహల్ గేట్ సెంటర్, నెల్లూరు నందు2nd ఫ్లోర్ నందు బ్యాంకులు, ఆఫీసులు, డాక్టర్లకు బాడుగకు ఇవ్వబడును. 99485 45299, 99894 33567. [NA-6669]

SERVICES

GOLD FINANCE

■బ్యాంకులలో వివిధ తాకట్టు సంస్థలలో ఉన్నవి బంగారు వేలం సమయానికి విడిపించి మార్కెట్ ధర ప్రకారం స్పాట్ క్యాష్ ఇవ్వబడును. సెల్: 98851 82772, 62813 46878. [N-1256664]

■ వివిధ తాకట్టు సంస్థలు, బ్యాంకుల నుండి బంగారు నగలు విడిపించి అమ్మి రొక్కం ఇప్పించబడును. బంగారు నగలు హోల్‌సేల్ రిటైల్‌తో సరసమైన ధరకు ఇవ్వబడును. ఫోన్: 77290 47122 [V- 6590]

WANTED

■Wanted Teachers to Teach I to VI th Classes all subjects with english fluency & also Female Office Staff for reputed school at Haranadhapuram. NLR. 89855 83305. [NA-2743]

■Wanted Telecallers (Female) with Computer Knowledge Qlf: Any Degree Any 2 Language Must. Telugu, Tamil. Age : 18 to 30. Salary : 9000+Inc. Near RTO Office Road, Nellore. 8015777077, 72594 98274. [NA-23801]

■ Wanted Teachers and Wardens Play to 10th Classes to teach all subjects on 08/11/2024 from Vikas School Anantha Sagaram. Call no. 9618365650 [HA-5798]

■ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [M-1253907]

■ఆన్‌లైన్ & జిరాక్స్ సెంటర్ నందు పని చేయుటకు స్త్రీ/పు – 2 మంది కావలెను. అర్హత : Inter to Degree. Sal : 10,000 to 15,000. VRC Center, Nellore. Cell : 77995 14388. [N-1256672]

■నెల్లూరు, బుజబుజ నెల్లూరులో రావూస్ కాలేజ్ ప్రక్కన గల అపార్ట్‌మెంట్‌లోని ఇంట్లో పని చేయుటకు పనిమనిషి కావలెను. వివరాలకు సంప్రదించండి : 94407 30945 [NA-6673]

■విజయకేర్‌హాస్పిటల్, విజయమహల్ గేట్ దగ్గర, నెల్లూరు నందు పనికి నర్సులు (అనుభవం గల ANM, GNM, BSc, Nurses & Trained Nurse) కావలెను. సెల్: 99485 45299, 99894 33567. [NA-6674]

■రామాస్ సూపర్ మార్కెట్, నందాస్ కాంప్లెక్స్, గాంధీనగర్, నెల్లూరు నందు పనిచేయుటకు సేల్స్ బాయ్స్, మార్కెటింగ్ మరియు డ్రైవింగ్ వచ్చిన డెలివరీ బాయ్ / గర్ల్ కావలెను. 98499 97918. [NA-783]

■రాఘవ ఆటో ఫైనాన్స్ నెల్లూరు నందు పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జ్ గల ఆఫీస్ స్టాఫ్ (M/F) కావలెను. వయస్సు : 20 to 35 సం. సంప్ర : 79934 54965, 91000 55963. [NA-6667]

■BMG సెక్యూరిటీ సంస్థ నందు పని చేయుటకు అర్హులు సెక్యూరిటీ గార్డులు కావలెను. రూం ఫ్రీ, భోజనం ఫ్రీ. సెక్యూరిటీ గార్డ్ 11,000. ASOకు 15,000/-. 82470 89070. [NA-5447]

■మా సెక్యూరిటీ సంస్థ నెల్లూరులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు కావలెను. 12 గంటల డ్యూటీ. ఆకర్షణీయమైన జీతం. సెల్ : 89850 11766, 96669 94954. [NA-6670]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థకు నెల్లూరు టౌన్‌లో 8 hrs - జీతం:10వేలు, 12hrs-జీతం:12 వేలు. పని చేయుటకు వ్రాయడం / చదవగలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 99089 54793, 91103 39912. [NA-6672]

■నెల్లూరు హైవే దగ్గర గల ప్రముఖ రెస్టారెంట్ నందు పని చేయుటకు అనుభవం గల వెయిటర్స్ (Male / Female) కావలెను. వివరములకు సంప్రదించండి: 96735 56789. [NA-23802]

■ శివకార్తికేయ హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్ జీ18k Ph: 9912011899, 9912011499 [SCA-24000548]

■ కష్టలెస్ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం.HYD.8317512135 [HA-98925]

■ Govt. Schoolల్లో కాంట్రాక్ట్ కింద, కంప్యూటర్ ఆపరేటర్లు, ఒకేషనల్ టీచర్లు, క్లర్క్, జూనియర్ అసిస్టెంట్, అటెండర్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ కావలెను. 98487 71117. [T-2368]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకోబడును.

ఆ పైన వచ్చిన ప్రకటనలు ప్రచురించబడవు.